# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

June - 2018 | For private circulation only | Volume - 1 Issue - 2






## పెంచిన డైట్ ఛార్జీలు - పెరగాల్సిన ప్రజా పర్యవేక్షణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ 5 జూన్, 2018 న జారీ చేసిన జి.ఒ.యం.యస్. నం. 82 ప్రకారం సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాల బాల బాలికలకు ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచింది. ఈ మెనూ సక్రమముగా అమలు అయ్యే విధంగా తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంతైనాఉంది.

| తరగతి | విద్యా సంస్థల వివరాలు | ప్రస్తుతం ఉన్న డైట్ ఛార్జీలు | పెరిగిన డైట్ ఛార్జీలు |
|---|---|---|---|
| 3 & 4 | అన్ని ప్రీ-మెట్రిక్ హాస్టళ్లు / రెసిడెన్షియల్ పాఠశాలలు | రూ. 750/- | రూ. 1000/- |
| 5,6,7 | అన్ని ప్రీ-మెట్రిక్ హాస్టళ్లు / రెసిడెన్షియల్ పాఠశాలలు | రూ. 750/- | రూ. 1250/- |
| 8,9,10 | అన్ని ప్రీ-మెట్రిక్ హాస్టళ్లు / రెసిడెన్షియల్ పాఠశాలలు | రూ. 850/- | రూ. 1250/- |
| ఇంటర్ మరియు ఆ పైన | అన్ని హాస్టళ్లు (పోస్ట్‌మెట్రిక్ - ఎస్సీ / ఎస్టీ గ్రూప్-1 కోర్సు విద్యార్థులు మాత్రమే) | రూ. 1200/- | రూ. 1400/- |
| | అన్ని హాస్టళ్లు (పోస్ట్‌మెట్రిక్ - ఎస్సీ / ఎస్టీ గ్రూప్-1 కోర్సు విద్యార్థులు మినహాయించి) మరియు రెసిడెన్షియల్ పాఠశాలలు / కళాశాలలు | రూ. 1050/- | |
| హెయిర్ కటింగ్ | 3 నుండి ఆపైతరగతి బాలురకు | రూ.12/- | రూ.30/- |
| కాస్మోటిక్ ఛార్జీలు | 3 నుండి 6వ తరగతి బాలురకు<br>3 నుండి 6వ తరగతి బాలికలకు | రూ.50/-<br>రూ.55/- | రూ.100/-<br>రూ.110- |
| | 7వ తరగతి బాలురు<br>7వ తరగతి బాలికలు | రూ.50/-<br>రూ.55/- | రూ.125/-<br>రూ.160/- |
| | 8 వ తరగతి, ఆపై తరగతి బాలురకు<br>8 వ తరగతి, ఆపై తరగతి బాలికలకు | రూ.50/-<br>రూ.75/- | రూ.125/-<br>రూ.160- |

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోదలచినవారు తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ఎంతటి మహాత్ముల పాదాల వద్దనైనా సరే వదులుకోరాదు. - డా॥ బి. ఆర్. అంబేద్కర్





# చంద్రన్న పెళ్ళికానుక

**పేద కుటుంబాల్లోని యువతులకు వివాహం భారం కాకుండా ఆర్థిక సాయం అందించేలా చంద్రన్న పెళ్లి కానుక అనే పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పెళ్లి కానుక ద్వారా లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా వధువుకి 18, వరుడికి 21 ఏళ్లు నిండి ఉండాలి. వివాహం రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవాల్సి ఉండడంతో బాల్య వివాహాలు పూర్తిగా నివారించవచ్చని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.**

## అర్హతలు:

- పెళ్ళి కుమార్తె వయస్సు, పెళ్ళి తేదీ నాటికి, 18 సం॥లు నిండి ఉండాలి.
- పెళ్ళికుమారుడుని వయస్సు, పెళ్ళి తేదీ నాటికి, 21 సంవత్సరాలు నిండి ఉండాలి.
- మొదటి వివాహం చేసుకొనేవారు మాత్రమే ఈ పథకంలో లబ్ధి పొందటానికి అర్హులు.
- భర్త చనిపోయిన వితంతువులు (ఆడవారు మాత్రమే) రెండవ వివాహం చేసుకున్న ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చు.
- వధువు మరియు వరుడు ఇద్దరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవాసులై ఉండాలి.
- వధువు మరియు వరుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే చేయబడిన ప్రజాసాధికార సర్వే జాబితాలో నమోదై ఉండవలెను.
- ఒకవేళ ఇప్పటివరకూ నమోదు కారపోతే ఈ సేవాలో కానీ ప్రజా సాధికార సర్వే వెబ్‌సైట్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవలెను.
- దరఖాస్తు చేసుకొనే సమయానికి, వివాహం తేదీ మరియు వివాహం వేదిక నిర్ణయించి ఉండవలెను.
- వివాహం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మాత్రమే జరుగవలెను.
- ప్రస్తుతం వధువు / వరుడుకు విద్యార్హతపై నిబంధనలు లేవు.
- వధువు ఆధార్ నెంబరుకు ఆమె బ్యాంకు ఖాతా లింక్ చేయబడి ఉండాలి.
- చంద్రన్న పెళ్లి కానుక వెబ్‌సైట్ ద్వారా కానీ లేదా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకునే వధువు / వరుడు వారి ఆధార్ నెంబరుకు వారి ఫోన్ నెంబరు ఫీడ్ చేయించుకొని ఉండాలి.

## కావలసిన పత్రాలు:

కులము/కమ్యూనిటి: మీసేవచే జారీ చేయబడిన నివాస, కమ్యూనిటీ మరియు జనన ధృవీకరణ పత్రము ద్వారా నిర్ధారించబడుతుంది.

వయస్సు: 2004 మరియు తరువాత ఎస్.ఎస్.సి. పాస్ అయినవారు అయితే యస్.యస్.సి. సర్టిఫికెట్ (లేదా) అంతకు ముందు ఎస్.ఎస్.సి పాస్ అయిన వారుకానీ చదువుకోని వారు అయితే మీ సేవా ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ ద్వారా నిర్ధారించబడతాయి.

ఆదాయం: తెలుపు రేషన్ కార్డు

నివాసము: రేషన్ కార్డు లేదా మీ సేవ సర్టిఫికెట్ కానీ ఆధార్ కానీ, ఆధార్‌కార్డు ద్వారా కానీ నిర్ధారించబడుతుంది.

అంగవైకల్యము కలవారైతే: సదరం సర్టిఫికెట్

వితంతువులకు: వారి ఆధార్ నెంబరు ఆధారంగా వితంతువు ఫించన్ డేటాతో పరిశీలిస్తారు. వితంతువు ఫించన్ తీసుకోని వితంతువులకు వెరిఫికేషన్ సమయంలో వారి నుండి ధృవీకరణ తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఇరుగు పొరుగు వారి నుండి వివరాలు తీసుకుని ధృవీకరించడం జరుగుతుంది.

ఎపి బిల్డింగ్ & నిర్మాణ కార్మికులసంక్షేమ బోర్డు సభ్యత్వం: కార్మికుని యొక్క రిజిస్ట్రేషన్ నెంబరు

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు: ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు – ఐ.డి. కార్డు

ఇతరములు: ఆధార్‌తో జత చేయడిన వధువు యొక్క బ్యాంకు ఖాతా వివరాలు

నమోదు విధానాలు: చంద్రన్న కానుక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చు.

మొబైల్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని నమోదు చేసుకోవచ్చు.

1100 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు.

మీ సేవా ద్వారా నమోదు చేసుకోవచ్చు.

ఐ.టి.డి.ఎ పరిధిలోని గిరిజన మండలాలలో వెలుగు మండల సమాఖ్యల ద్వారా నమోదు చేసుకోవచ్చు.

నమోదు చేసుకోవాలంటే: నమోదు చేసుకునే తేదీ నాటికి వివాహం తేది మరియు వివాహ వేదిక నిర్ణయించి ఉండవలెను.

- నమోదు చేసుకున్న 24 గంటల లోపు నమోదు చేసుకున్న వధువు / వరుడి ఫోన్ నెంబర్‌లకు ఫోన్‌చేసి వివరాలు ధృవీకరించుకోవడం జరుగుతుంది. ఇద్దరిలో ఏ ఒక్కరు కాల్‌కు జవాబు చెప్పకపోయినా వివరాలు సరిగ్గా చెప్పకపోయినా నమోదు రద్దు అవుతుంది.

వెబ్‌సైట్ ద్వారా లేదా మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవడం:

- వధువు / వరుడు వారి వివాహ ప్రోత్సాహం నిమిత్తం వారు స్వయంగా చంద్రన్న పెళ్లి కానుక వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో కానీ లేదా వారి ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న చంద్రన్న పెళ్లి కానుక యాప్ ద్వారా కానీ వివాహం నమోదు చేసుకోవచ్చు.
- ఈ విధానంలో నమోదు చేసుకునే వారి ఆధార్ నెంబరుకు వారి ఫోన్ నెంబరు ఖచ్చితంగా ఫీడ్ / జత చేయబడి ఉండాలి. ఇప్పటి వరకూ ఆధార్ నెంబరు ఫీడ్ అవనివారు మీసేవా ద్వారా ఫీడ్ చేయించుకోవచ్చును.
- ఆధార్ నెంబరుకు ఫీడ్ చేసిన ఫోన్ నెంబరుకు వచ్చిన ఓ.టి.పి. తరువాత కావలసిన వివరాలు నింపి సర్టిఫికెట్స్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించవలసి (అప్‌లోడ్) ఉంటుంది.
- వధువు పేరు మీద తప్పనిసరిగా బ్యాంకు ఖాతా ఉండాలి. వారి ఆధార్ నెంబరుకు ఆ బ్యాంకు ఖాతా జత చేయబడి ఉండాలి. ఇప్పటివరకు ఇలా ఆధార్ నెంబరుకు బ్యాంకు ఖాతాఫీడ్ కానివారు ఆన్‌లైన్ ద్వారా కానీ / బ్యాంకు బ్రాంచి ద్వారా కానీ / బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా కానీ / ఎ.టి. ఎమ్. ద్వారా కానీ ఫీడ్ చేయించు కోవచ్చును.

# వేస్ట్‌పిక్కర్స్ జీవన స్థితిగతులపై నివేదిక

గుంటూరు

చెత్త సేకరించి జీవనం సాగించేవారి (వేస్టు పిక్కర్స్) జీవన స్థితి గతులపై దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అధ్యయనం చేసిందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ తెలిపారు. చెత్త సేకరించి జీవనం సాగించే వారిపై అధ్యయనం చేసిన పుస్తకాలను మెప్మా రాష్ట్ర సమన్వయకర్త ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ వేస్టు పిక్కర్స్‌లో 98 శాతం నిరక్షస్యులు ఉన్నారని, కేవలం 6 శాతం కుటుంబాలకే మరుగుదొడ్డి సదుపాయం ఉందన్నారు. వీరు అభివృద్ధి సాధించాలంటే ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణలో భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో జాలాది చిత్తరంజన్ గ్రీన్ వర్కర్స్ ప్రోగ్రాం సమన్వయకర్త శామ్యూల్ అనిల్‌కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అలసత్వంతో నీరుగారుతున్న ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి పథకాలు

## గుంటూరు

**ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం వేలాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించి రూపొందించిన పథకాలు అధికారుల అలసత్వం వలన నీరుగారుతున్నాయని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.**

**గుంటూరు అరండల్‌పేట లోని గీతా రీజెన్సీ సమావేశ మందిరంలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధికి అవకాశాలు-అవరోధాలు అనే అంశంపై జరిగిన జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో దేవకుమార్ మాట్లాడారు.**

సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై ఎస్సీ, ఎస్టీలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. గత మూడేళ్ల కాలంలో ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖకు ఎస్సీల విద్యాభివృద్ధి కోసం 2,050 కోట్లు కేటాయించగా కేవలం 1500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, అలాగే గిరిజన సంక్షేమశాఖకు ఎస్టీల విద్యాభివృద్ధి కోసం 1384 కోట్లు కేటాయించగా 1030 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. గురుకుల పాఠ శాలలు, సంక్షేమ వసతిగృహాల్లో విద్య నభ్యసిస్తున్న బాలబాలిక లందరికీ ఆరోగ్య బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలన్నారు. విశ్రాంత బీసీ సంక్షేమ శాఖ అధికారి జేమ్స్ ఇన్నయ్య మాట్లాడుతూ క్రమబద్ధీకరణ, విద్యార్థులు లేరనే సాకుతో సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల ను మూసివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చుక్కా నాగభూషణం మాట్లాడుతూ ఒప్పంద, తాత్కాలిక, పొరుగు సేవల ఉద్యోగుల స్థానంలో రెగ్యులర్ ఉద్యోగస్తులను ప్రభుత్వం నియమించాలన్నారు.



సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ పర్యవేక్షకులు పవన్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల కోసం జిల్లాలో ఏర్పాటుచేసిన 36 కళాశాల వసతి గృహాల్లో పూర్తిస్థాయిలో సీట్లు భర్తీ కావడం లేదని, ఇందుకోసం దళిత గిరిజన సంఘాలు కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు సిహెచ్ రవికాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భగవాన్‌దాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో 6 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ను సగం మంది కూడా వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ఈ సమావేశంలో ఒట్టిప్రోలు జాన్సన్, కొండపల్లి విల్సన్, జొన్నలగడ్డ శ్రీకాంత్, బత్తుల వీరాస్వామి, దాసరి బెన్నిబాబు, నళిని, డిబిఆర్‌సి ప్రతినిధులు వెలిచర్ల దుర్గాప్రసాద్, మల్లెల చిన్నప్ప, చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్, ఆంగోతు చిన్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ, కృష్ణా జిల్లా




**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డి.బి.ఆర్.సి.) ఆధ్వర్యంలో 'ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి, అవకాశాలు, అవరోధాలు' అనే అంశంపై జిల్లా రౌండ్‌టేబుల్ సమావేశం గాంధీనగర్ లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ జామి రమాదేవి అధ్యక్షతన జరిగింది.**

ఈ సమావేశంలో జువైనల్ డిస్ట్రిక్ట్ కమిటి సభ్యులు జయరామ్ మాట్లాడుతూ వేలాదిమంది విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను పర్యవేక్షించడానికి జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు జి. నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.సుమంత్, దళిత మహిళా నాయకులు రుక్మిణి, సువర్ణకుమారి, ముస్లిం సంఘ నాయకులు ఎం.డి. హెచ్.ఎస్. బేగ్, విద్యావేత్త సదా, మహిళా రాష్ట్ర కో-ఆర్డినేటర్ గౌరీప్రసాద్, కెవిపిఎస్ నాయకులు సిహెచ్ శ్రీను, ఎస్టీ సంఘ నాయకులు పి. పుల్లయ్య డిబిఆర్‌సి నాయకులు గంజి ఝాన్సీరాణి, విశ్రాంత పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు.


ఆశయాలను ఆచరణలో పెడితే మనిషి మహనీయుడు అవుతాడు. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దోర్నాల
ప్రకాశం జిల్లా



**చెంచు గిరిజనులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజక్టు అధికారి రామశేషు అన్నారు.** స్థానిక ఏకలవ్య గురుకుల బాలికల ఆదర్శ పాఠశాల అవరణలో చెంచు గిరిజనులకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను, ప్రభుత్వ పథకాలను వినియోగించుకునేందుకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిధిగా హాజరయిన ఐటీడీఏ ప్రాజక్టు అధికారి రామశేషు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం ఇతోధికంగా నిధులు అందజేస్తుందని, ఎస్టీ సబ్‌ప్లాన్‌లో భాగంగా మంజూరు చేసిన నిధులను సద్వినియోగ పర్చుకోవాలన్నారు. వ్యక్తిగత రుణాలు, వ్యవసాయానికి అందించే ప్రోత్సాహాన్ని ఎలా అందిపుచ్చుకోవాలో గిరిజనులకు చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ దేవకుమార్, ఆవుల కళ్యాణి, ఆర్గనైజర్ ఏలూకా, జామి రమాదేవి, రాజేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. •

కర్నూలు

# బడ్జెట్ పర్యవేక్షణ కమిటీల్లో స్థానం కల్పించాలి



**యస్సీ, యస్టీ కాంపోనెంట్ అమల్లో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన జరిగే బడ్జెట్ మానిటరింగ్ కమిటీలో సంఘాలకు స్థానం కల్పించాలని రాష్ట్ర కన్వీనర్ వెలిచర్ల దుర్గాప్రసాద్ అన్నారు.** జిల్లా కమిటి సమావేశంలో ముఖ్య అతిధిగ పాల్గొన్నారు. జిల్లాలో 33 శాఖల ద్వారా యస్సీ కాంపోనెంట్ ప్రకారం రూ. 300 కోట్లు కేటాయించి రూ. 250 కోట్లు ఖర్చు చేశారని పది శాఖలకు కేటాయించిన నిధుల వివరాలు అందుబాటులో లేవని, 9 శాఖలకు కేటాయించలేదని సమాచార హక్కు చట్టంలో తేలిందన్నారు. దీనిబట్టి చూస్తే అమలుతీరు ఏవిధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో, వినియోగంలో పారదర్శకత పాటించేవిధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాల న్నారు. యస్సీలకు కేటాయించిన నిధులలో ఎక్కడ పెట్రోల్ బంక్‌లు గానీ, గ్యాస్ ఏజన్సీలు గానీ కల్పించడం లేదని గిరిజనులకు బడ్జెట్‌లోని నిధులు వినియోగపడటం లేదని, గిరిజన తండాల్లో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదన్నారు. కార్యక్రమంలో బాబి రాజ్, సుంకన్న, మోగేష్ నాయక్, కేదరినాధ్. శైలజ, వెంకటేష్‌లు పాల్గొన్నారు. •



పు॥ గోదావరి
ఏలూరు

ఎస్సీ, ఎస్టీ బాల బాలికలకు

## విద్యాభివృద్ధి- కొన్ని అవరోధాలు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ది. 16-5-2018 న స్థానిక లేడీస్ క్లబ్ లో ఎస్సీ, ఎస్టీ బాల బాలికలకు విద్యాభివృద్ధి- కొన్ని అవరోధాలు అనే అంశంపై సమీక్షా సమావేశము జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డి.బి.ఆర్.సి ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎ. దేవకుమార్ గారు పాల్గొన్నారు.**

ఈ కార్యక్రమంలో ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు మణిసింగ్ గారు మాట్లాడుతూ ఎస్.సి. హస్టళ్ళలో మౌలిక వసతులతోపాటు రక్షణకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని ఆవిడ అన్నారు.

ఎ.ఐ.డి.ఆర్.ఎఫ్. కార్యదర్శి సుదర్శన్ గారు మాట్లాడుతూ బి.సి. లకు ఎస్.సి. లతోపాటు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. తెల్ల రేషన్ కార్డు కలిగిన వాళ్ళు ప్రభుత్వ పాఠశాలలలోనే చదవాలి. లేని పక్షంలో వారి తెల్ల రేషన్ కార్డు రద్దు చేయాలని ఆయన అన్నారు. మరియు వివిధ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ వివిధం అంశాలపై తీర్మానించారు.

- ఉదయం సాయంత్రం హస్టల్ నందు ఉపాధ్యాయులు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలి.
- హాస్టల్‌లో కంప్యూటర్ విద్యతోపాటు డిజిటల్ క్లాసులు ప్రారంభించాలి.
- విద్యార్థులకు ఉపకార వేతనాలు పెంచాలి
- విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలి.
- ప్రతి హస్టల్‌లో డాక్టర్‌లను నియమించి ప్రతివారం వైద్యం అందించాలి.

ఈ కార్యక్రమంలో మేతర ఆజయ్‌బాబు, కాకర్ల రాజేంద్రప్రసాద్, అజయ్‌చంద్ర, నమిన లక్ష్మీ, సింగవరపు జ్యోతి, గోశాల ఝాన్సీ, విజయ్ ఇతర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# దళిత గిరిజనులు అవగాహన కలిగి ఉండాలి

దర్శి
ప్రకాశం జిల్లా

**వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖలు అమలుపరుస్తున్న పథకాల పట్ల దళిత, గిరిజనులు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వెలిచర్ల దుర్గాప్రసాద్ తెలిపారు.** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన వ్యవసాయ మరియు అనుబంధ శాఖాధికారులలో దళిత, గిరిజన రైతుల ముఖాముఖి కార్యక్రమానికి దుర్గాప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి జిల్లా నాయకులు దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. దుర్గాప్రసాద్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ వ్యవసాయ మత్స్యశాఖ మరియు ఉపాధి హామీ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పెద్ద మొత్తంలో ఖర్చు కేటాయించి ఖర్చు చేస్తున్నారని, ఆ కేటాయింపు మరియు ఖర్చుల వివరాలను అందరూ తెలుసుకోవాలని ఆయన తెలిపరు. మండలంలో రైతు రథం కింద ఎస్సీ, ఎస్టీలకు ట్రాక్టర్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. సబ్‌ప్లాన్ నిధుల సక్రమంగా వినియోగించి దళిత, గిరిజనుల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పథకాల వెంకటరావు, వ్యవసాయ



శాఖ నుండి షారూర్, మత్స్యశాఖ నుండి రాజ్‌కుమార్, పశుసంవర్ధక శాఖ నుండి వెంకటయ్య, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నుండి యర్రకుంట్ల ఇస్సాకుతో పాటు దర్శి మండలంలోని వివిధ గ్రామాల నుండి దళిత, గిరిజన రైతులు పాల్గొన్నారు.



జీవించేందుకే మనిషి తినాలి. సమాజ సంక్షేమానికై జీవించాలి. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## రాయితీపై ఎరువులు,విత్తనాలివ్వాలి

ప॥ గోదావరి ఏలూరు

**ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను వ్యవసాయ అనుబంధ శాఖలకు అనుసంధానించి ఎస్సీ, ఎస్టీలకు, సన్న, చిన్నకారు రైతులకు విత్తనాలు, ఎరువులు, పరికరాలను రాయితీపై అందజేయాలని దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అల్లడి దేవకుమార్ అన్నారు.**

ఏలూరు లేడీస్ క్లబ్ వద్ద వ్యవసాయ అధికారులు, దళిత, గిరిజన రైతులతో శనివారం ముఖాముఖి కార్యక్రమం జరిగింది. దీనికి డీబీఆర్‌సి జిల్లా కన్వీనర్ శింగవరపు జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రాయితీలను ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అతిధిగా హాజరైన వ్యవసాయాధికారి బి. తాతారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రైతులు పాటించాల్సిన సప్త సూత్రాలను వివరించారు. భూసారం పెరగడానికి జనుము, జీలుగ, పిల్లిపెసర తదితర పంటలు వేసి భూమిలో కలియ దున్నాలన్నారు. జీవామృతం తప్పనిసరిగా వినియోగించాలన్నారు.



కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారిణి డా॥ హైమావతి, ఏపీ సీడ్స్ ఎ. అనిత, డిబిఆర్‌సి నాయకులు జి. ఝాన్సీ, మల్లెల చిన్నప్ప, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎ. రవి, కేవీపీఎస్ నాయకులు పిల్లి రామకృష్ణ, అజయ్‌బాబు, ప్రసాద్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ప్రాతినిధ్యము

**గుంటూరు పారిశుధ్య తీరును, పారిశుధ్య కార్మికుల సామాజిక, ఆర్థిక పునరావాస పనితీరును పరిశీలించడానికి జాతీయ పారిశుధ్య కమిషన్ సభ్యులు శ్రీ జగదీష్ హిర్మణి గారు నగరాన్ని సందర్శించారు.**




అతని రాక సందర్భంగా సమీక్షా సమావేశాన్ని నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు.

మున్సిపల్ కమీషనర్ శ్రీ శ్రీకేష్ లష్కర్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఎస్.సి. కార్పొరేషన్, అడిషనల్ కమిషనర్, డిప్యూటి కమిషనర్ మరియు ఎమ్.హెచ్.ఒ.లు ఈ సభలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మరియు గ్రీన్ వర్కర్స్ సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్ గారు సభలో పాల్గొని, పారిశుధ్య కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించారు.

1. పారిశుధ్య కార్మికుల సమాజంలో సాధారణ సౌకర్యాలు కలిగి అర్హులుగా జీవించేలా చర్యలు తీసుకోవాలి.

2. ప్రతి పారిశుధ్య కార్మికునికి, ర్యాగ్‌పిక్కర్స్‌కు ఒక రిజిస్ట్రేషన్ ఫొటో ఐడెండిటీ వుండాలి. తద్వారా వారు చెత్త ప్రోగుచేసుకోవడానికి, అమ్మడానికి, రిటైల్ చేసుకోవడానికి అవి వుపయోగపడతాయి.

3. మునిసిపల్ కార్పొరేషన్ వారు పొడి చెత్తను పోగుచేయడానికి స్థలమును, కేటాయించాలి.

4. చెత్తను ఎనర్జీ ప్లాంట్‌లో వేయకముందు ఉపయోగపడే చెత్తను ముందుగానే విడిగా పెట్టాలి. డి.బిఆర్.సి. నిర్వహించిన పారిశుధ్య కార్మికుల సామాజిక మరియు ఆర్థిక స్థితిగతుల అధ్యయనములో మరియు "పునర్వినియోగ పరచదగిన అనధికార సరఫరా గొలుసు విశ్లేషణ అధ్యయన నివేదికల అధ్యయన రిపోర్టు నకలును వారికి అందించారు. దీనికి ఆయన స్పందిస్తూ, పారిశుధ్య కార్మికుల ప్రాధాన్యతల ప్రకారం చర్యలు తీసుకొంటామని కమిషన్ సభ్యులు హామీ ఇచ్చారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెత్త పునర్వినియోగంపై అవగాహన

**కర్నూలు**




**డి.బి.ఆర్.సి. మరియు టెట్రాప్యాక్ సంయుక్తంగా జూన్ 5వ తేదీ 2018న 'ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని కర్నూలు నగర శివార్లలోని చెంచు కాలనీలో నిర్వహించారు.** ఈ సభలో డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరి అల్లాడి దేవకుమార్ మాట్లాడుతూ చెత్తను సేకరించి జీవనాన్ని కొనసాగిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. టెట్రాప్యాక్ కార్టన్స్ కలెక్షన్ యొక్క ఆవశ్యకత, రీసైక్లింగ్ గురించి స్థానిక కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రలజను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌వర్కర్స్‌ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ సి. హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, జి.డబ్ల్యు.ఐ. సమన్వికులు, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ వేల్పుల జ్యోతి, టెట్రాప్యాక్ ప్రతినిధులు సుమిత్‌జుగ్రాన్ మరియు జాన్‌డిస్టిలరీస్ ప్రతినిధులు రాజు పాల్గొన్నారు. ●

**నందిగామ**

## టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ధ్రువీకరణ పత్రాలు




**సత్తెనపల్లి మండలం నందిగామ గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.**

కోర్సు పూర్తయిన తరువాత 3 నెలల శిక్షణ స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ ఎంపిటిసి చెంబేటి బొల్లయ్య, బొక్కా జ్యోతిప్రభుదాస్ డి.బి.ఆర్.సి. జిల్లా కో–ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప చేతులు మీదుగా 50 మంది మహిళలకు ధృవపత్రాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి నాయకులు దావల ప్రేమకుమార్, ఐసిడిఎస్ గుజ్జర్లపూడి సుజాత, బలిజేపల్లి వాణి, టీచర్ వెంకటరమణ, అంచుల జ్యోతి, సయ్యద్ గౌశ్య, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. ●

**గుంటూరు**

## డా॥ బాబా సాహెబ్ 127 వ జయంతి వేడుకలు

**ది. 14.4.2018 న గుంటూరు డి.బి.ఆర్.సి.కార్యాలయము నందు డా॥ బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి జన్మదిన వేడుకలు జరిపించడం జరిగింది.**

డి.బి.ఆర్.సి. ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ గారు అంబేద్కర్ చిత్రపటముకు పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చుక్కా



అనిల్ కుమార్ గారు, జె. నాగలక్ష్మిగారు, అరుణ కుమారి గారు కుమారి కస్తూరి గారు తదితరులు పాల్గొన్నారు. ●